సాగర్ బోర్ వెల్స్

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU


For ads Call @ 9985253306,9440662699

Deepavali Greetings to all the Agents, Distributors, Readers and Friends
- Editor
Rajadhanivartalu.com



అమరావతి, సంపుటి : 8 సంచిక : 42 పేజీలు : 4

Amaravati, Vol: 8, Issue: 43, Pages: 4

ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక వెల : రూ. 2.00

Andhra Pradesh CAPITAL's First Telugu Weekly Price: Rs. 2.00

సోమవారం 13 - ఆదివారం 19, నవంబర్ -2023

Mon 13 - Sun19, Nov-2023

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం :2015


# మైనార్టీలను గుండెల్లో పెట్టుకున్న ప్రభుత్వమిది

- మైనారిటీస్ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకల్లో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి
- డిప్యూటీ సీఎం హోదాతో మైనార్టీలను ఈ ప్రభుత్వం గౌరవిస్తోంది
- ముస్లింలలో పేదలందరికి వైయస్ఆర్ రిజర్వేషన్‌లు అమలు చేశారు
- సాధికారిత అనేది మాటల్లో కాదు.. చేతల్లో చూపించాం
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం
- ప్రతి పేదవాడి సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోంది
- వెనుకబడ్డ వర్గాలకు, మైనారిటీలకు 50 శాతం పదవులు ఇచ్చాం
- రూ.2.40 లక్షల కోట్లు నేరుగా నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్తున్నాయి



- లంచాలు, వివక్షకు తావులేకుండా పాలన: సీఎం వైయస్ జగన్

విజయవాడ: మైనార్టీలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వమని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఇది మనందరి ప్రభుత్వమని ఉద్ఘాటించారు. మైనార్టీలకు వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని.. గతానికి, ఇప్పటికి మధ్య తేడాలు గమనించాలన్నారు. గత ప్రభుత్వంలో మైనార్టీలను టీడీపీ గాలికొదిలేసింది. డిప్యూటీ సీఎం హోదాతో మైనార్టీలను ఈ ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు. ముస్లింలలో పేదలందరికి వైయస్ఆర్ రిజర్వేషన్‌లు అమలు చేశారని సీఎం గుర్తు చేశారు. ఆయన కుమారుడిగా నాలుగు అడుగులు ముందు వేస్తూ మన పార్టీ నుంచి నలుగురు మైనార్టీలను ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్నాం. మైనార్టీలకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించామని సీఎం వైయస్ జగన్ చెప్పారు. మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేశాం. శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్‌గా ముస్లిం మహిళకు అవకాశం కల్పించాం. సాధికారిత అనేది మాటల్లో కాదు.. చేతల్లో చూపించాం. అన్ని రంగాల్లో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మైనార్టీల అభ్యున్నతి కోసం 2019 నుంచి అనేక మార్పులు తీసుకొచ్చాం. మైనార్టీలకు మంత్రి పదవి ఇచ్చేందుకు గత సర్కారు ఏనాడు చొరవ చూపలేదు. లంచాలు, వివక్షకు తావులేకుండా పాలన కొనసాగిస్తున్నాం. భిన్నత్వంలో ఏకత్వం అనేదే మన బలం. ప్రతి పేదవాడి సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని సీఎం పేర్కొన్నారు. మైనారిటీస్ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాల్లో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

(మిగతా 2 లో)

Visit us at rajadhanivartalu.com

## ప్రముఖ సీనియర్ నటులు చంద్రమోహన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

- ప్రముఖ సీనియర్ నటులు చంద్రమోహన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ



**రాజధాని వార్తలు,** విజయవాడ: ప్రముఖ సీనియర్ నటులు చంద్రమోహన్ గారి మృతి తెలుగు సినిమా రంగానికి తీరని లోటని బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

ఆయన మరణ వార్త తెలియగానే మనసు కలచి వేసిందని అన్నారు..

హీరోగా, సహాయ నటుడుగా, హాస్యనటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా పలు వైవిధ్యమైన పాత్రల్లో నటించిన గొప్ప నటుడు చంద్రమోహన్ అని మంత్రి అన్నారు.. ఏ పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేయగలరని అన్ని వర్గాల ప్రేక్షకుల మెప్పు పొందిన మహా నటుడు చంద్రమోహన్ అ..వందలాది సినిమాల్లో నటించి తెలుగు సినిమా కళామతల్లికి చంద్రమోహన్ గారు అందించిన సేవలు ఎనలేనివని మంత్రి కొనియాడారు.. చంద్రమోహన్ గారి మృతి పట్ల మంత్రి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.. ఆయన కుటుంబానికి భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.. చంద్రమోహన్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ప్రార్థించారు..


Ayurvedic Consultation

Dr. Viswanath

9 3 9 3 9 9 0 1 3 8


## సిరిసిల్లలో కేటీఆర్ నామినేషన్



తెలంగాణలో ఎన్నికల సందడి మొదలయ్యింది. ప్రస్తుతం రాష్ట్రంలో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. బీఆర్ఎస్ ముఖ్య నేతలు గురువారం నామినేషన్లు వేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సిరిసిల్లలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసేందుకు కేటీఆర్ సిరిసిల్లకు బయలుదేరే ముందు తన నివాసం ప్రగతి భవన్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.

నామినేషన్ వేసిన తర్వాత ఆర్మూర్, కొడంగల్ నియోజకవర్గాల్లో రోడ్ షోలలో మంత్రి కేటీఆర్ పాల్గొననున్నారు. ఆయన 2006 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారు. తన తండ్రి.. తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ వెన్నంటి ఉన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించారు.

తొలిసారి 2009 అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ క్యాండిడేట్ గా కేటీఆర్ పోటీ చేశారు. తన సమీప ప్రత్యర్థి కేకే మహేందర్‌రెడ్డిపై 171 ఓట్ల మెజార్టీతో ఆయన గెలిచారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తన ఎమ్మెల్యే పదవికి కేటీఆర్ రాజీనామా చేసి తిరిగి 2010 ఉప ఎన్నికల్లో బరిలో నిలిచారు.


We urge immediate Ceasefire in Gaza

- Editor
RajadhaniVartalu.com


# సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతి

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** సీనియర్ నటుడు చంద్రమోహన్ హైదరాబాద్‌లో అపోలో ఆస్పత్రిలో శనివారం ఉదయం 9.45 గంటలకు హృద్రోగంతో కన్ను మూశారు. ఆయన వయసు 82 ఏళ్లు. ఆయన కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 1943 మే 23న జన్మించారు. చంద్రమోహన్‌కు భార్య జలంధర, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చంద్రమోహన్ మృతదేహానికి సోమవారం హైదరాబాద్‌లో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

### సినీ ప్రస్థానం

1966లో రంగులరాట్నం చిత్రంతో చంద్రమోహన్ సినీ ప్రస్థానం ఆరంభమైంది. అప్పటినుండి సహనాయకుడు, నాయకుడు, హాస్యనటుడు, క్యారెక్టర్ యాక్టర్‌గా ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించాడు. ప్రధానంగా కామెడీ పాత్రల ద్వారా చంద్రమోహన్ ప్రేక్షకులకు చిరకాలం గుర్తుంటారు. క్రొత్త హీరోయన్‌లకు లక్కీ హీరోగా చంద్రమోహన్‌ను పేర్కొంటారు. సిరిసిరిమువ్వలో జయప్రద, పదహారేళ్ళ వయసులో శ్రీదేవి తమ నటజీవితం ప్రారంభంలో చంద్రమోహన్‌తో నటించి, తరువాత ఉన్నత స్థాయికి చేరుకున్నారు. చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర రావు. తెలుగు సినిమా రంగంలో ఎన్నో విలక్షణమైన పాత్రలు పోషించిన నటుడుగా గుర్తింపు పొందారు. కథానాయకుడిగా 175 పైగా, మొత్తం 932 సినిమాల్లో నటించాడు. చంద్రమోహన్ నటించిన కొన్ని చిత్రాలు సుఖదుఃఖాలు, పదహారేళ్ళ వయసు, సిరిసిరిమువ్వ, సీతామాలక్ష్మి మొదలైనవి హిట్ కొట్టాయి. చంద్రమోహన్ మరణం పట్ల సినీ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఆయన ఇంటికి ప్రముఖులు తరలి వెళ్తున్నారు.

### ప్రముఖుల నివాళి

చంద్రమోహన్ మృతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి



కె.చంద్రశేఖర్ రావు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

విభిన్నమైన పాత్రలతో, విలక్షణమైన నటనతో, దశాబ్దాలుగా కోట్ల మంది ప్రేక్షకులను అలరించిన చంద్రమోహన్ మరణం, తెలుగు చిత్ర సీమకు తీరనిలోటని కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. తెలుగుతో పాటు పలు భాషల్లో అభిమానులను చంద్రమోహన్ సొంతం చేసుకున్నారని, ఆయన స్ఫూర్తితో ఎందరో నటీ నటులు ఉన్నత స్థాయికి ఎదిగారని కేసీఆర్ చెప్పారు.

పౌరాణిక చిత్రాలు, కుటుంబ కథా చిత్రాలతో, తన హాస్యంతో తెలుగు ప్రేక్షకులను చంద్రమోహన్ ఆకట్టుకున్నారని నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గుర్తు చేసుకున్నారు. ఆయనతోపాటు పలు చిత్రాల్లో నటించానని, ఆయన మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు లోటు అని చెప్పారు.

చంద్రమోహన్ మృతి పట్ల పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేశారు.

నటుడిగా చంద్రమోహన్ ప్రాధాన్యం ఎనలేనిదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు."నాటి చిత్రాలు మొదలుకొని నిన్న మొన్నటి చిత్రాల వరకు నటుడిగా వారి ప్రాధాన్యం ఎనలేనిది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాను" అని ఆయన ఎక్స్(ట్విటర్)లో తెలిపారు. "హీరోగా, కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రలు అలవోకగా పోషించిన నటుడు చంద్రమోహన్ మరణం తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటు" అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చెప్పారు.

చంద్రమోహన్ తన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని, ఆయన మృతి బాధాకరమని నటుడు జూనియర్ ఎన్టీఆర్ అన్నారు..

# నీటి దీపావళి





**రాజధాని వార్తలు, డెస్క్:** దీపావళికి ప్రతిసారీ లాగానే దీపాలకు గిరాకీ పెరిగింది. అయితే ఈసారి నీటి దీపాలు ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. ఈ దీపం నూనెకు బదులుగా నీటితో మండుతుంది. ఈ విషయం చాలా మందికి నమ్మసక్యంగా ఉండొచ్చు. కానీ ఇది నిజం. చాలా మంది కొనుగోలుదారులు దీపావళి రోజున తమ ఇళ్లను వెలిగించడానికి నూనె దీపాలకు బదులుగా నీటి దీపాలను ఎంచుకుంటున్నారు. ఎందుకంటే నూనె ధర వద్ద, దీంతో ఈ నీటి దీపాన్ని కొనేందుకు అందరూ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ఈ నీటి దీపంలో ఒక శాస్త్రీయ సూత్రం దాగి ఉంది. ఈ నీటి దీపాన్ని ఫైబర్‌తో తయారు చేసినట్లు సైన్స్ ఉపాధ్యాయుడు సుబీర్ సాహా తెలిపారు. సలాత్ ఉన్న చోట %ాజుణ% దీపం ఉంది. బ్యాటరీ, సర్క్యూట్ దీపంతో ఉంచబడతాయి. దీపం నూనెను ఉంచిన చోట రెండు మరలు ఉంటాయి. దీపంలో నీటిని పోస్తే.. విద్యుత్ ప్రసరణ సూత్రం ప్రకారం షార్ట్ సర్క్యూట్ ద్వారా ప్రతికూల, సానుకూల మధ్య అదనంగా సృష్టిస్తుంది. దీంతో %ాజుణ% దీపం వెలుగుతోంది. ఈ నీటి దీపం ధర 40-50 రూపాయలు.

## శబరిమల స్వాములకు ఆర్టీసీ గుడ్ న్యూస్

**రాజధాని వార్తలు, డెస్క్:** శబరిమల వెళ్లే అయ్యప్ప స్వాములకు ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. శబరిమల భక్తుల కోసం రైల్వేశాఖ తరహాలోనే ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించుకుంది.

గతంలో కొన్ని ప్రాంతాల నుంచి శబరిమలకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉండేవి. ఇప్పుడు రాష్ట్రంలోని అన్ని రీజియన్ల నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రతీ ఏటా నవంబర్ నుంచి సంక్రాంతి వరకు పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళ్తూ ఉంటారు. ఎక్కువ మంది రైళ్ల ద్వారా చేరుకోనేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, డిమాండ్ కు తగిన విధంగా రైళ్లు అందుబాటులో ఉండటం లేదు. దీంతో, కొందరు సొంత వాహనాలతో యాత్రకు సిద్దం అవుతున్నారు. ఇటువంటి వారికి ఆర్టీసీ కొత్త ప్యాకేజీలను ప్రకటించింది.

ఈ ప్రత్యేక బస్సులు రీజియన్ల వారీగా ఏర్పాటు చేయనున్నారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని విశేష అనుభవం కలిగిన డ్రైవర్లను ఎంపిక చేస్తున్నారు. అమరావతి, ఇంద్ర, సూపర్ లగ్జరీ, డీలక్స్, అల్ట్రా డీలక్స్ బస్సులను ప్రత్యేక సర్వీసులుగా నడపనున్నారు. బస్సులను బట్టి ప్యాకేజీలు ఉంటాయి. విశాఖ రీజియన్ అధికారులు ఇప్పటికే శబరిమల అయ్యప్ప భక్తుల కోసం ప్రత్యేక టూర్ ప్యాకేజీలు ప్రకటించినట్లు తెలిసింది. ఐదు రోజులు ప్యాకేజీలో భాగంగా విశాఖలో బయలుదేరి విజయవాడ, మేల్ మర ఒత్తూరు, ఎరిమేలి, పంబ, సన్నిధానం చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో శ్రీపురం, కాణిపాకం, తిరుపతి, విజయవాడ నుంచి విశాఖ చేరుకుంటుంది. ఏడు రోజుల యాత్రలో భాగంగా సూపర్ లగ్జరీ టిక్కెట్టు రూ.7000, అల్ట్రా డీలక్స్ రూ.6900గా నిర్ణయించారు. ఏడు రోజుల యాత్రలో భాగంగా విశాఖ నుంచి విజయవాడ, కాళహస్తి, బెంగళూరు, మైసూరు, గురువారాయి, ఎరిమేలి, పంబ, సన్నిధానంకు చేరుకుంటుంది.

ఇదే క్రమంలో ఇతర రీజియన్ల అధికారులు కూడా అయ్యప్ప స్వాముల కోసం టూర్ ప్యాకేజీలు రూపొందిస్తున్నారు. ప్రతి నెలా పౌర్ణమి రోజున తమిళనాడులోని అరుణాచలం పుణ్యక్షేత్రానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళుతుంటారు. గతంలో తమిళనాడు సరిహద్దు జిల్లాల నుంచి మాత్రమే భక్తులు వెళ్లగా.. గత రెండేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత సంఖ్యలో వెళుతున్నారు. వీరిని దృష్టిలో ఉంచుకొని ప్రతి రీజియన్ నుంచి ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నారు.

రాజధాని వార్తలు

## అభివృద్ధి !

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కంటే రికార్డు స్థాయిలో సంక్షేమం చేస్తోందని చెప్పాలి. చాలా మంది అక్షరాస్యులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలు , కొంతమంది ఆర్థికంగా బలహీనంగా ఉన్న అట్టడుగు వర్గాల ప్రజల అభిప్రాయం గా చూడవలసిందే. ఐతే పాఠశాలలకు నాడు నేడు వంటి కొన్ని సంక్షేమ పథకాల విషయంలో ఇది ప్రశంసనీయమ్. అలాగే %ఎంతీ% ఆరోగ్య శ్రీ ద్వారా ఆరోగ్య సంరక్షణ స్కీం బావుందని చెప్పవచు. చాలా మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం ద్వారా విద్యను ప్రోత్సహిస్తుంది ప్రభుత్వం. కానీ ఇసుక పాలసీ విషయంలో గత ప్రభుత్వం కంటే ఇసుక లభ్యత ఖరీదు గా ఉంది. దీనిపై ప్రభుత్వ వర్గాలు దృష్టి పెట్టాలి. ఇక మద్యం మాత్రం గత ప్రభుత్వాల కంటే ఖరీదుగా ఉంది.

కులాల సామాజిక ఇంజినీరింగ్ ద్వారా వివిధ వ్యక్తులకు చాలా పోస్టులు ఇవ్వడం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్లస్‌గా కనిపిస్తోంది. ఉపాధి విషయానికొస్తే రాష్ట్రంలోని 12 లక్షల మందికి పైగా గ్రాడ్యుయేట్లు ప్రతి ఏటా జాబ్ కొరకు ఎదురు చూస్తోన్న పరిస్థితి. హైదరాబాదు లేదా బెంగళూరులో లేదా ఇంకా వేరే రాష్ట్రం లో ఉద్యోగాలను వెదుక్కునే పరిస్థితి ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో గత 4 ఏళ్లలో కంపెనీలు రాలేదని యువతో వాపోతోంది.

కానీ ప్రభుత్వమేమో గ్రామ సచివాలయం , వాలంటీర్ ఉద్యోగాల ద్వారా దాదాపు 4 లక్షల ఉద్యోగాలు సృష్టించామని ధీమాగా చెప్తోంది. మరి ఎన్నో సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఇతర రాష్ట్రాలకు పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందనేది సత్యం. మొత్తమ్మీద ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి కంటే సంక్షేమ కార్యక్రమాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమ ప్రాధాన్యం ఇస్తుందని ఆశిద్దాం. లేక పోతే ప్రజల అగ్రహాలను ఎదుర్కోవలసిందే . ..

## "జగనన్నకు చెబుదాం" లక్ష్యం

**ప్రతి సమస్య పరిష్కరించడమే "జగనన్నకు చెబుదాం" లక్ష్యం**

**కంకిపాడులో శుక్రవారం ఎమ్మెల్యేతో కలసి "జగనన్నకు చెబుదాం" నిర్వహించిన కలెక్టర్**

కంకిపాడు: ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారంతో పాటు వారిలో సంతృప్తి స్థాయి పెంపొందించేందుకు ప్రభుత్వం" జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు.

"జగనన్నకు చెబుదాం" మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం శుక్రవారం స్థానిక శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సమస్య పరిష్కరించడమే జగనన్నకు చెబుదాం లక్ష్యం అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండా మండలంలోనే అధికారులతో కలిసి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో ప్రతి బుధ, శుక్రవారాలలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు కంకిపాడులో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు, ఇదివరకు పెండింగ్లో ఉన్నవి క్రోడీకరించుకుని, వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి, అర్జీదారులతో మాట్లాడి, తగిన విచారణ నిర్వహించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని,. సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులే గ్రామాలకు వెళుతున్నందువల్ల ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరుగుతుందన్నారు." జగనన్నకు చెబుదాం" మండలాల్లో నిర్వహిస్తుండడం వల్ల చాలా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.

ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో 106 అర్జీలు అందాయని, ముఖ్యంగా మండల పరిధిలో జగనన్న కాలనీలలో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, భూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు అందాయన్నారు.

మండల పరిధిలో 3 రహదారుల అభివృద్ధికి జిల్లా మినరల్ ఫండ్స్ నుండి 70 లక్షలు మంజూరు చేస్తున్నట్లు, త్వరలో టెండర్లు పిలిచి అభివృద్ధి పనులు చేపడతామన్నారు.

ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు ప్రజల సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ పరిధిలో పరిష్కారం కానీ సమస్యలు ఉన్న తాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని, పేద ప్రజల సమస్యలు సహృదయంతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

కంకిపాడు పాత మెయిన్ రోడ్డు అభివృద్ధికి టెండర్లు పిలిచినట్లు, ఈనెల 11న అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

కుందేరు బెయిలీ బ్రిడ్జి తరచూ మరమ్మతులకు గురవుతోందని, గతంలో నిర్మించిన బ్రిడ్జికి అప్రోచ్ రహదారులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సమస్య పరిష్కరించాలని జగనన్నకు చెబుతాంలో పలువురు కోరగా, సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కోమటి గుంటలాకులు ౦ తేన్నేరు రహదారి రు.50 లక్షలతో అభివృద్ధి చేయిస్తామన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం కింద రైతులకు భూ హక్కు పత్రాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

అనంతరం వైఎస్ఆర్ జలకళ క్రింద రైతులకు రు.2.63 లక్షల విలువైన 4 సబ్మెర్సిబుల్ పంప్ సెట్లు పంపిణీ చేశారు.

తొలుత డిఆర్వో పెద్ది రోజా మండలంలో జగనన్నకు చెబుదాం పెండింగ్ అర్జీలతోపాటు, రీఓపెన్ కేసులు, అసంతృప్తి కేసులకు సంబంధించి అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించారు.

మండలంలో జగనన్నకు చెబుదాంలో పెండింగ్, రీ ఓపెన్, అసంతృప్తి కేసులలో సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలు, పరిష్కరించిన విధానం సమావేశంలో వివరించారు.

జగనన్నకు చెబుదాం పెండింగు కేసులు అన్నీ కూడా వెంటనే విచారించి సరైన విధంగా పరిష్కరించి అర్జీదారులకు సమాధానం పంపాలన్నారు.

జగనన్నకు చెబుదాం" అర్జీలు

నెప్పల్లి గ్రామం జగనన్న కాలనీలో రహదారులు నిర్మించి, విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ ను కోరారు.

మద్దూరు గ్రామానికి చెందిన రైతులు కలెక్టర్ ను కలిసి తమ పొలాలకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరారు.

అర్జీల నమోదుకు ప్రత్యేకంగా కంప్యూటర్లతో రిజిస్ట్రేషన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. అర్జీదారులు కోసం కుర్చీలు ఏర్పాటు చేసి త్రాగునీటి సౌకర్యం కల్పించారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

మండల తాసిల్దారు ప్రసాద్, ఎంపీడీవో అనూష, కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జడ్పిటిసి బాకీ బాబు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్, డైరెక్టర్ రామినేని రమాదేవి, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హిమబిందు, సర్పంచ్ బాకీ రమణ,ఉపసర్పంచ్ చిరంజీవి, స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు వుయ్యూరు ఆర్డీవో రాజు, జడ్పీ సీఈవో జ్యోతి బసు, జిల్లా అధికారులు డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డి ఆర్ డి ఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్,డీఎస్ఓ పార్వతి, డీఈవో తాహెరా సుల్తానా, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# మైనార్టీలను గుండెల్లో పెట్టుకున్న ప్రభుత్వమిది

(1వ పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం వైయస్ జగన్... మైనారిటీ వెల్ఫేర్ డే..ఈ రోజు నిజంగా మంచి రోజున మీ అందరి ఆప్యాయతల మధ్య, మీ అందరి ప్రేమానురాగాల మధ్య..ఇక్కడికి వచ్చిన నా అక్కచెల్లెమ్మలు, నా అన్నదమ్ములూ, అవ్వలు తాతలు. మీ అందరి సంతోషాల మధ్య ఈ మైనారిటీ వెల్ఫేర్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ..పేరు పేరునా రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు కూడా తెలుపుతున్నాను. ఈ రోజు భారత తొలి విద్యాశాఖ మంత్రిగా, దేశంలోనే ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు స్థాపించిన భారతరత్న డాక్టర్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 1947 నుంచి 1958 వరకు ఆజాద్ సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా ఈ రోజు మనందరం జరుపుకుంటున్నాం. మైనారిటీస్ డేగా 2008లో అప్పటి ముఖ్యమంత్రి, మనందరి ప్రియతమ నాయకుడు, దివంగత నేత, వైయస్ రాజశేఖరరెడ్డి గారు, నాన్నగారు తొలిసారిగా ఉమ్మడి ఏపీలో ప్రకటించారు.

ఈ రోజు మనమంతా సంతోషాల మధ్య జరుపుకుంటూ ముస్లింలలో పేదలందరికీ దేశంలోనే తొలిసారిగా రిజర్వేషన్లు అమలు చేసిన వ్యక్తి ఆ దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి గారు అని చెప్పడానికి సంతోషపడుతున్నాను. నాన్నగారు ముస్లింల పట్ల, మైనారిటీల సంక్షేమం పట్ల నాన్నగారు ఒక్క అడుగు వేస్తే..ఆయన బిడ్డగా, మీ అన్నగా, మీ తమ్ముడిగా రెండు అడుగులు వేశానని సగర్వంగా చెబుతున్నాను.

ఈ రోజు ముస్లిం సోదరులకు రాజకీయ స్వాధికారత, ఆర్థిక సాధికారత, సామాజిక సాధికారత, మహిళా సాధికారత, విద్యా సాధికారత, వారికి సంక్షేమం అందించే ఏ విషయం చూసినా కూడా మనందరి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి అనేక గొప్ప మార్పులు ఈ రాష్ట్రంలో చోటు చేసుకున్నాయని చెప్పడానికి మీ బిడ్డగా గర్వపడుతున్నాను.

గతానికి, ఇప్పటికీ తేడాను గమనించండి.గత ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు మంత్రి పదవి కూడా ఇవ్వడానికి మనసు రాని పరిస్థితి అప్పట్లో ఉంటే..మనసున రాని ముఖ్యమంత్రి గతంలో ఉంటే..ఈ రోజు మన ప్రభుత్వంలో ఇప్పటికీ 53 నెలల కాలం అవుతుంది. రెండుసార్లు మంత్రి మండలిలో మార్పులు, కూర్పులు చేశాం. డిప్యూటీ సీఎం హోదాలో ఈ రోజు నా మైనారిటీ సోదరుడు ఇక్కడే కూర్చుని ఉన్నాడు. గతానికి ఇప్పటికీ తేడా గమనించండి.

గతంలో మైనారిటీలకు మంత్రి పదవి కూడా ఇవ్వని అధ్వాన్నమైన పరిస్థితి నుంచి ఇప్పుడు ఏకంగా నా పక్కనే కూర్చోబెట్టుకుని ఇది అందరి ప్రభుత్వమని చాటి చెప్పాను.

ఈ రోజు మన పార్టీ నుంచి దేవుడి దయతో నలుగురు మైనారిటీలను ఎమ్మెల్యేలుగా గెలిపించుకోగలిగాం. 53 నెలల కాలంలో మరో నలుగురిని ఎమ్మెల్సీలుగా కూర్చోబెట్టగలిగాం. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా తొలిసారిగా నా సోదరి, నా అక్క శాసన మండలి ఉపాధ్యక్ష పదవిలో ఉన్నారు. నా అక్కచెల్లెమ్మల విషయంలో, ముస్లింల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంత గొప్ప అడుగులు వేస్తుందో చరిత్రలో నిలిచిపోతుంది.

ఈ రోజు ప్రతి అడుగులోనూ కూడా రాష్ట్రంలో ఇచ్చే ప్రతి పదవిలో కూడా ఏకంగా చట్టం చేసి 50 శాతం పదవులు నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకే ఇవ్వాలని చట్టం చేసిన ప్రభుత్వం మీబిడ్డ ప్రభుత్వమే అని చెప్పడానికి సంతోష పడుతున్నాను. ఇన్నీ మార్పులు జరిగిన పరిస్థితులు, రాజకీయ సాధికారత, ఆర్థిక సాధికారత, సామాజిక సాధికారత, మహిళా, విద్యా సాధికారత మాటల్లో కాదు..ఏకంగా చేతల్లో చేసి చూపించిన చరిత్ర మీ బిడ్డ ప్రభుత్వంలోనే జరిగింది.

ఈ రోజు మెజారిటీ ప్రజలు, మైనారిటీలు కానివ్వండి. పేదలకు ఏది చేసినా కూడా నిండు మనసుతో తపన, తాపత్రయంతో అడుగులు వేస్తూ వారి బతుకులు మార్చుతున్నాం. భారత దేశం అంటేనే ఏడు రంగుల ఇంద్రధనస్సు అంటాం. మన దేశంలో అనేక రాష్ట్రాలు ఉన్నాయి, భాషలు ఉన్నాయి, సంస్కృతులు, కులాలు, సంప్రదాయాలు ఉన్నాయి. అన్నీ ఉన్నా కూడా అందరం కలిసి కట్టుగా ఇంద్రధనస్సుల్లా ఎప్పుడూ ఉంటామన్నది దేశ చరిత్ర.

ఈ రోజు భిన్నత్వంలో ఏకత్వం మన బలం, ఒకరినొకరం గౌరవించుకోవడం మన బలం. అల్ప సంఖ్యాలో ఉన్నవారికి అండగా నిలబడటం మన బలం. మెజారిటీ, మైనారిటీ అన్నదమ్ముల మధ్య అనుబంధం, ఐక్యత పెంచడం ఒక వైయస్ఆర్ బలం. ఒక జగన్ బలం..ఇది మనందరి బలం అని చెప్పడానికి సంతోషపడుతున్నాను.

ఈ ప్రభుత్వం మనందరిది. నా పక్కన తిరిగి చూస్తే ఒక్క జగన్ కనిపిస్తారు. ఇరుపక్కల డిప్యూటీ సీఎంలుగా ఒక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కనిపిస్తారు. వీళ్లందరూ కూడా నా పక్కనే కనిపిస్తారు. మీ బిడ్డ ప్రమాణం చేసిన మొట్ట మొదటి నుంచి వీరంతా కనిపిస్తారు. ఈ ప్రభుత్వం ఒక్క జగన్‌ది మాత్రమే కాదు..ఈ ప్రభుత్వం మనందరిదని గుర్తు పెట్టుకోవాలని విన్నవిస్తున్నాను.

ఈ 53 నెలల కాలంలో వివిధ పథకాల కింద ఎప్పుడు దేశంలో జరగని విధంగా, మన రాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా ప్రతి అడుగులోనూ ప్రతి మాటకు ముందు నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ, నా అగ్రవర్ణ నిరుపేదలు అని ప్రతి సందర్భంలో నా..నా..నా..అంటూ వీరంతా నా కుటుంబం అని చెప్పి భరోసా ఇస్తూ అడుగులో అడుగు వేసిన పరిస్థితులు ..గతానికి ఇప్పటికీ మధ్య ఉన్న తేడాను గమనించమని కోరుతున్నాను. గతంలో ఎవరైనా కూడా ఐదేళ్ల కిందట ఇలా బటన్ నొక్కగలుగుతారు.. నాలుగున్నరేళ్లలో ఏకంగా రూ.2.40 లక్షల కోట్లు ఇవ్వగలుగుతారని ఐదేళ్లకిందట ఎవరైనా మాట్లాడారా? మీ గుండెలపై చేతులు వేసుకొని మీ మనసాక్షిని అడగండి. ఆ రోజు అదే ప్రభుత్వం, ఈ రోజు అదే ప్రభుత్వం. మారిందల్లా కేవలం ముఖ్యమంత్రి మాత్రమే. ఆ రోజుఅదే బడ్జెట్, అదే గ్రోత్‌రేట్..అప్పులు కూడాఅప్పటి కన్నా ఇప్పుడు తక్కువ. మారింది కేవలం ముఖ్యమంత్రి మాత్రమే. బటన్ నొక్కుతున్నాడు..నేరుగా నా పేద అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి రూ.2.40 లక్షల కోట్లు జమ అయ్యాయి. గతంలోఎందుకు ఇలా బటన్ నొక్కలేదు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్లిందో ఆలోచన చేయండి.

లంచాలు లేని, వివక్ష లేని పాలన, అక్కచెల్లెమ్మలను బాగా చూసుకోవాలని, వారి పిల్లలు బాగా చదవాలని, బాగా ఎదగాలని ఆలోచన చేసే పాలన వస్తుందని ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే నమ్మేవాళ్లమా? అప్పటికి, ఇప్పటికీ ప్రస్ఫూటమైన తేడా చూపుతూ నేరుగా రూ.2.40 లక్షల కోట్లు వారి ఖాతాల్లో జమచేశాం.

ఆ పేదవాడు వెళ్తున్న స్కూళ్లు, ఆసుపత్రులు మారిపోయాయి. ఈ రోజు ఉదయమే చిక్కటి చిరునవ్వుతో గుడ్ మార్నింగ్ చెబుతూ అవ్వాతాతలకు పింఛన్ అందిస్తున్నారు.

ఈ రోజు నా ముస్లిం మైనారిటీలు,అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములను తీసుకుంటే నా 53 నెలల పాలనలో నేరుగా బటన్‌నొక్కి వారి ఖాతాల్లోకి అక్షరాల రూ.12,375 కోట్లు డీబీటీ ద్వారా పంపించగలిగితే..ఇక నాన్ డీబీటీ ద్వారా మరో రూ.10,800 కోట్లు..అంటే ఈ నాలుగున్నరేళ్ల పాలనలోఅక్షరాల రూ.23,176 కోట్లు నా ముస్లిం మైనారిటీలకు ఇవ్వగలిగామంటే మార్పు ఎంతగా ఉందో తేడా గమనించండి.

గత పాలనలో ఎంత ఖర్చు చేసారోతెలుసా? కేవలం రూ.2,665 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.తేడాను గమనించండి.

ఈ రోజు మనం చేసే ప్రతి పని కూడా పిల్లలు బాగా ఎదగాలని గొప్పగా అడుగులు వేస్తున్నాం. షాదీ తోఫా పథకం తీసుకువచ్చాం. నా అక్కచెల్లెమ్మల పిల్లలు బాగా చదవాలని, వారిని ప్రోత్సహించేందుకు కచ్చితంగా పదో తరగతి చదవాలని చాలా మది నాతో అన్నారు. ఎన్నికలకు వెళ్తున్నాం. ఇలాంటి కండీషన్లు ఎందుకని ప్రశ్నించారు. నాయకుడు అన్నవాడు ఎన్నికల కోసం పథకాలు పెట్టకూడదని, వారి భవిష్యత్ కోసం పథకాలు అమలు చేయాలని వారితో చెప్పాను. అలా చేసినప్పుడే వారి పిల్లలు గొప్పగా చదువుకోగలుగుతారు.

ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ బోర్డులు,ఇంగ్లీష్ మీడియం చదువులు, ట్యాబ్‌లు ఇస్తున్నాం. ఇవన్నీ కూడా మన పిల్లలు బాగా చదువుకునేందుకు ఊతమిస్తాయి. విద్యా దీవెన, వసతి దీవెన పథకాలతో ఉన్నత విద్యలో ప్రోత్సహిస్తున్నాం. అందులో మరో అడుగు కళ్యాణ మస్తు,షాదీ తోఫా.

ఈ రోజు గర్వంగా చెబుతున్నాను. ఈ 53 నెలల కాలంలో నేను సంతోషంగా చెబుతున్నాను. దేవుడి దయతో మంచి చేయగలిగానని గుండెల మీద చేతులు వేసుకొని సంతోషంగా చెబుతున్నాను. ఈ సంతోషాన్ని మీ అందరితో పంచుకునే గొప్పభాగ్యం ఈ రోజు ప్రప్తమైంది.

మరో విషయం చెప్పాలి..మనందరి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉర్దూను అధికార రెండో భాషగా ప్రకటించిందని చెప్పడానికి ఈ రోజు సంతోషపడుతున్నాను. రాష్ట్రంలోని అన్ని వర్గాల మైనారిటీల కోసం సబ్‌ప్లాన్ కూడా అమలు చేస్తున్నది కూడా మన ప్రభుత్వమే అని చెప్పడానికి సంతోషపడుతున్నాను. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ కాంపోనెంట్ చట్టాన్ని సబ్ ప్లాన్‌ను తీసుకువచ్చాం.

ప్రతి అడుగులోనూ మంచి చేస్తున్నాం. ఏ ఒక్క కష్టం వచ్చినా కూడా మీ కష్టాన్ని నా కష్టంగా భావించి అడుగులు ముందుకు వేశాను. మొన్న హజ్‌యాత్రకు వెళ్లే ముస్లింలు అందరూ కూడా గతంలో హైదరాబాద్ నుంచి వెళ్లేవారు. విజయవాడ నుంచి నేరుగా వెళ్లాలని అడుగులు ముందుకు వేశాం. విజయవాడను ఎంబారికేషన్ పాయింట్‌గా ప్రకటించి విజయవాడ నుంచి విమాన టికెట్టు ఎక్కువగా ఉన్న పరిస్థితిలో ఏకంగా రూ.80 వేలు ఎక్కుగా వేశారు. ఏం చేయాలని నా దగ్గరికి వచ్చి మంత్రి అంజాద్‌బాషా వచ్చాడు. ఈ మాదిరిగా ఇవ్వాలంటే చేతనవుతుందా అని అడిగారు. ఇక్కడ ఉన్నది మన ప్రభుత్వం. కచితంగా తోడుగా ఉంటానని చెప్పాను. వెంటనే చెక్ ఇచ్చి హజ్ యాత్రకు పంపించాను.

అక్కడికి వెళ్లినప్పుడు మీ బిడ్డ ప్రభుత్వం కోసం గట్టిగా దువ్వా చేయమని ముస్లిం సోదరులను కోరాను. ఈ రోజు మైనారిటీలందరిని కూడా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వం.

మొట్టమొదటిసారిగా, ఎప్పుడు జరగని విధంగా ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజమ్‌లుకు రూ.5 వేలు గౌరవవేతనం పెంచిన ప్రభుత్వం కూడా మీ బిడ్డ ప్రభుత్వమే.


పాస్టర్లకు కూడా రూ.5 వేలు గౌరవవేతనం ఇస్తున్న ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వమే అని చెప్పడానికి సంతోషపడుతున్నాను.

ఈ రోజు వక్ఫ్‌బోర్డు, మసీదులు, చర్చీలకు సంబంధించి ఆస్తుల సంరక్షణకు ఏకంగా జీవో 16 జారీ చేశాం. వీటి భూములను రక్షించేందుకు జీవో విడుదల చేశాం. రాష్ట్రం, జిల్లా కమిటీలు ఏర్పాటు చేశాం. ప్రతి గ్రామంలో ఉన్న సచివాలయాల ప్లానింగ్ సెక్రటరీలకు బాధ్యతలు అప్పగిస్తూ అడుగులు వేసిన ప్రభుత్వం మనది మాత్రమే అని చెప్పడానికి గర్వపడుతున్నాను.

ప్రతి అడుగులోనూ కూడా అందరికీ మేలు చేస్తూ అందరి సంక్షేమం కోరే ప్రభుత్వంగా ఇవన్నీ చేస్తున్నామని తెలియజేస్తూ..

దేవుడి దయ, మీ అందరి చల్లని దీవెనలు ఎల్లప్పుడు మీ బిడ్డ ప్రభుత్వానికి ఉండాలని మనసారా కోరుకుంటూ సీఎం సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు.

### భారతరత్న డా. జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్



స్వాతంత్ర సమరయోధుడు భారతరత్న డా. జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్న జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్డీవో భాగ్యరేఖ, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి జిల్లా అగ్రి బోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి, వివిధ ముస్లిం మైనార్టీ సంఘాలకు చెందిన ప్రతినిధులు నాయకులు తదితరులు.




# మానవత్వాన్ని పెంపొందించుకుందాం

**రాజధాని వార్తలు, అమరావతి:** ప్రపంచములో అభివృద్ధి చెందిన దేశాలలో ధనవంతులు దాతృత్వాన్ని చాటుతూ మానవత్వముతో అత్యంత పేదలను ఆదుకుంటున్నారు. మనదేశంలో ఏడేల్ గివ్ హారున్ సంస్థ సర్వే ప్రకారం హెచ్.సి.ఎల్ వ్యవస్థాపకులు శివనాడార్ ప్రతిరోజు 5.6 కోట్లు దానము చేస్తూ అగ్రభాగాన ఉన్నారు. ద్వితీయ భాగాన విప్రో సంస్థకు చెందిన అజీమ్ ప్రేమ్ జీ 2022 – 23లో 1774 కోట్లు దానం చేశారు.

తర్వాత స్థానాల్లో ముకేశ్ అంబానీ కుమార్, మంగళము బిర్లా, గౌతమ్ ఆదానీలు ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో దివీస్ లేబరేటరీస్ కు చెందిన మురళీ దివి 22 కోట్లు, అరబిందో ఫార్మా కి చెందిన పి.వి.రాం ప్రసాద్ రెడ్డి కుటుంబము 14 కోట్లు,డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ కి చెందిన కె.సతీష్ రెడ్డి కుటుంబము 7 కోట్లు మాత్రమే విరాళాలు ఇచ్చినట్లుగా ఎడల్ గివ్ హారున్ ప్రకటించింది. ఈ వివరాలను పరిశీలిస్తే తెలుగు రాష్ట్రాలలో దాతృత్వం తక్కువ స్థాయిలో ఉందని అర్థమవుతుంది.

గుంటూరు నగరంలో దశాబ్ద కాలంగా మానసిక వికలాంగుల ఆశ్రమము గోరంట్ల వద్దగల సర్వే నిలయం దగ్గర 75 మంది మానసిక వికలాంగులతో నడుస్తుంది. 5 సంవత్సరాల పిల్లవాడి నుండి 80 సంవత్సరాల వృద్దుల వరకు అత్యంత బాధాకర పరిస్థితులలో జీవిస్తున్నారు. కార్మెల్ సేవాసదన్ నేతృత్వంలో సరైన నిధులు లేక అనేక ఇబ్బందులతో మానసిక వికలాంగుల ఆశ్రమము కొనసాగుచున్నది.

ఈ ఆశ్రమమును అభివృద్ధి చేసి అన్ని కనీస వసతులు కల్పించి మానసిక వికలాంగులను ఆదుకుందాము. ఈనెల 5వ తేది ఆదివారం ఉదయం 11 గంటలకు గోరంట్ల సమీపంలో గల మూడవ భాష్యం హాస్టల్ వద్ద సర్వే నిలయంలో ఉన్న మానసిక వికలాంగుల ఆశ్రయము కార్మెల్ సేవా సదన్ ను సందర్శిద్దాము. నిర్భాగ్యులైన 75 మంది మానసిక వికలాంగులతో ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకొని ఆదుకుందాము.

మన పుట్టినరోజులు, మన పూర్వీకుల వర్ధంతులు, వివాహ వేడుకలు ఈ ఆశ్రమంలో జరుపుకొని వారిని ఆశీర్వదిద్దాము. దాతృత్వాన్ని చాటుదాం మానవత్వాన్ని కాపాడుదాం.
ఆసక్తిగలవారు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు, జనచైతన్య వేదిక సెల్ నెంబర్ – 9949930670,
ఏనుగుల రమణ సెల్ నెంబర్ – 9848133792 నంబర్లను సంప్రదించగలరు.

# అస్తవ్యస్తంగా విద్యా వ్యవస్థ - డా.ఎన్. తులసి రెడ్డి

ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల ఫలితంగా విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని రాజ్యసభ మాజీ సభ్యులు డా.ఎన్.తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీ సాయంత్రం గుంటూరు లోని జనచైతన్య వేదిక హాలులో విద్యా రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాల ప్రభావం పై జరిగిన చర్చాగోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రధాన వక్తగా పాల్గొన్న డా.ఎన్.తులసి రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత 55 నెలలుగా ఒక్క డిఎస్సి నిర్వహించలేదని 3,4,5 తరగతుల విద్యార్థులను హైస్కూల్ కు మార్చడం వలన మరియు ప్రాథమిక పాఠశాలలో తెలుగు మీడియం రద్దుచేయటం వలన ఈ సంవత్సరం 6,41,286 మంది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గారని అన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు 9600లకు పెరిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానం ఫలితంగా తెలుగు భాష మృతభాషగా మారుతుందన్నారు. హైస్కూల్ స్థాయిలో కూడా విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడుతూ ప్రమాద పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు.

శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2020 నూతన విద్యా విధానం కాషాయీకరణకు, కార్పోరేటీకరణకు దోహదిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్పష్టత లేని నిర్ణయాల వల్ల విద్యారంగం నష్టపోతుందని అన్నారు. రాష్ట్రంలోని 17 ప్రభుత్వ యూనివర్శిటీలలో 5వేల ప్రొఫెసర్ పోస్ట్ లు గత 10 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయని , యూనివర్శిటీ లలో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయన్నారు.

జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రాథమిక విద్యలో మూడవ తరగతి నుండే టోఫెల్, ఐబి సిలబస్ ప్రవేశపెట్టాలనే ప్రభుత్వ నిర్ణయం హాస్యాస్పదంగా ఉందన్నారు. సాంకేతిక విద్యను ప్రోత్సహించి విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించే కృషి సక్రమంగా జరగటం లేదన్నారు. అక్షరాస్యత లో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో 32వ స్థానంలో ఉందని అక్షరాస్యత పెంపుదల కోసం ఎలాంటి కృషి జరగటం లేదన్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థలలో ప్రభుత్వ గ్రాంట్లు ఆపటం వలన ఆ సంస్థలు నిర్వీర్యమయినాయన్నారు.

శాసనమండలి మాజీ సభ్యులు కత్తి నరసింహ రెడ్డి ప్రసంగిస్తూ జాతీయ స్థూల ఉత్పత్తిలో విద్యకోసం ఆరు శాతం కేటాయించాలని కొఠారి కమీషన్ పేర్కొన్నా నేటికీ మూడు శాతం లోపే కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో, విద్యావేత్తలతో ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండా హాడావిడిగా తప్పుడు నిర్ణయాలు చేస్తుందని తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వంద విద్యాసంస్థలలో ఒక్క సంస్థ కూడా ఇండియాలో లేదని , పరిశోధన రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని తెలిపారు.

ఈ చర్చాగోష్టి లో మానవత చైర్మెన్ పావులూరి రమేష్, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్ సుబ్రహ్మణ్యం, సామాజిక ఉద్యమకారులు ఎన్.బ్రహ్మయ్య తదితరులు ప్రసంగించారు.

## నారా లోకేష్ సహకారంతో...

**● నారా లోకేష్ సహకారంతో మంగళగిరి లో చిరువ్యాపారులకు టిఫిన్, తోపుడు బండ్లు,శ్రామికులకు వెల్డింగ్ మెషిన్ లు,ఇస్త్రీ బండి,నాయీబ్రాహ్మణ సోదరులకు సెలూన్ చైర్ లు పంపిణీ**
**● ఇద్దరికీ టిఫిన్ బండ్లు,ముగ్గురికి తోపుడు బండ్లు, రెండు సెలూన్ చైర్ లు, ముగ్గురికి వెల్డింగ్ మెషిన్ లు, ఒక్కరికి ఇస్త్రీ బండి పంపిణీ చేసిన స్థానిక నాయకులు, నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**

మంగళగిరి:తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలోని 11 మందికి టిఫిన్, తోపుడు బండ్లు, సెలూన్ చైర్ లు, ఇస్త్రీ బండి, వెల్డింగ్ మెషిన్ లను పంపిణీ చేశారు. మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద స్థానిక నాయకులు బండ్లను, వెల్డింగ్ మెషిన్, బార్బర్ చైర్ లను లబ్ధిదారులకు అందజేశారు. బత్తుల సరస్వతి, షేక్ దరియాబి లకు టిఫిన్ బండ్లు అందించగా మార్కపూడి లలిత, చింత శ్రీనివాసరావు, అత్తలూరి సుజాత లకు తోపుడు బండ్లును, ఇంటూరి హనుమంతరావు, తెంపల్లి అనిల్ కుమార్ లకు సెలూన్ చైర్ లను, కుర్చేటి అనంతరామయ్య కు ఇస్త్రీ బండిని, షేక్ ఫిరోజ్, జంజనం జితేంద్ర, షేక్ జానీబాషా లకు వెల్డింగ్ మెషిన్ లను అందజేశారు.

RAJADHANIVARTALU.COM 9440662699

## లూటీ కోసం మితిమీరిన అప్పులు

**లూటీ కోసం మితిమీరిన అప్పులు**
**వడ్డీల చెల్లిపుల కోసం ఛార్జీలు, పన్నుల బాధుడు, సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపుతో సామాజిక న్యాయం గొంతు కోస్తున్నారు.**
**ధరలు, ఛార్జీల బాదుడు వల్ల ఒక్కో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుటుంబంపై రూ.2,79,136 అదనపు భారం మోపారు.**
**రూ.1.14 లక్షల కోట్లు సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారు.**
**-యనమల రామకృష్ణుడు**


వైకాపా ప్రభుత్వం లూటీ కోసమే అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని ఆర్థిక వ్యవస్థను ఊబిలోకి నెట్టింది. రాష్ట్రం క్లాసిక్ డెట్ ట్రాప్‌లోకి వెళుతోందని గత నాలుగేళ్లుగా ఏకరవు పెడుతున్నా ప్రతిపక్షాలపై విరుచుకుపడటం తప్ప ఏమాత్రం దిద్దుబాటు చర్యలు తీసుకోలేదు. ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డి వాస్తవ ఆర్థిక పరిస్థితిని విశ్లేషించకుండా పదేపదే అబద్దాలను వల్లెవేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్, క్రిసిల్ లాంటి సంస్థలు తీవ్రంగా హెచ్చరిస్తున్నా పట్టించుకోకుండా అబద్దాలను ప్రచారం చేస్తున్నది. ఈ ఏడాది ఆగష్టు నెలలో డాయిష్ బ్యాంకు ముఖ్య ఆర్థికవేత్త కౌశిక్ దాస్ తన నివేదికలో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల్లో ఏపీ 8వ స్థానం నుంచి 11 వ స్థానానికి పడిపోయిందని చెప్పారు. నిన్న క్రిసిల్ రేటింగ్ సంస్థ అమరావతి బాండ్ల రేటింగ్‌ను తగ్గించింది. చేబదుళ్లు, ఓవర్ డ్రాఫ్టలతోనే ఆర్థిక నిర్వాహణ చేసే స్థితికి దిగజారిందని చెప్పింది. జగన్ రెడ్డి దోపిడీ, దుబారాల వల్లే నేడు రాష్ట్రానికి ఈ దుస్థితి దాపురించింది. ప్రభుత్వ గ్యారెంటీలతో కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పుల సమాచారం కాగ్ అడిగినా ఆ లెక్కలు వెల్లడించడం లేదు. పబ్లిక్ అకౌంట్ నుంచి ఎంత మొత్తం రుణం ప్రభుత్వం వినియోగించుకుంటుందో కూడా చెప్పడం లేదు.
వైకాపా ప్రభుత్వం వెల్లడిస్తున్న కుట్రపూరిత గణాంకాలను రాష్ట్రం ఆవిర్భవించాక ఎన్నడూ చూడలేదు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై, తలసరి ఆదాయంపై, అప్పులపై తప్పుడు లెక్కలను నిస్సిగ్గుగా పుస్తకాలు వేసి ప్రచారం చేస్తోంది. 2019-20 లో వృద్ధిరేటు ఎక్కువగా చూపించుకోవడం కోసం టీడీపీ హయాంలో సాధించిన వృద్ధిరేటును తారుమారు చేశారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ.6,80,332 కోట్లు (11.02 శాతం) స్థూల ఆదాయం అని ముందస్తు అంచనాల్లో ప్రకటించి 2018-19 ఆర్థిక సర్వే విడుదల చేశారు. ఈ జీడీపీని రూ.6,21,301 కోట్లకు (4.45) కుదించి 2019-20 ఎకనామిక్ సర్వేలో చూపించారు. 2018-19లో టీడీపీ సాధించిన జీడీపీ కన్నా 2019-20 లో రూ.53,718 కోట్లు తగ్గించి 11.02 శాతం వృద్ధిరేటును 5.36 శాతంకు కుదించారు.

# యూదులు అహింసామార్గాన్ని ఎంచుకోవాలి, పాలస్తీనాలో యూదుల దేశంపై గాంధీజీ అభిప్రాయం

**( పాలస్తీనాలో యూదులకు దేశం ఏర్పాటుకు 13 ఏళ్ల ముందు 1935లో గాంధీజీ రాసిన వ్యాసం)**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** పాలస్తీనాలో అరబ్బుల-యూదుల అంశంపై, జర్మనీలో యూదుల ఊచకోతపై నా అభిప్రాయం తెలియజేయాలని నాకు చాలా ఉత్తరాలు వచ్చాయి. ఈ క్లిష్టమైన అంశంపై కొంత జంకుతోనే నా అభిప్రాయాలు తెలియజేయడానికి సాహసిస్తున్నాను. యూదుల మీద నాకు సానుభూతి ఉంది. దక్షిణాఫ్రికాలో ఉండగా వారిని సన్నిహితంగా చూశాను. వారిలో కొందరు నాకు జీవితకాల సహచరుల్కె పోయారు. ఇలాంటి మిత్రుల ద్వారానే దీర్ఘకాలంగా యూదులు అనుభవించిన వేధింపులు, క్షోభ గురించి నాకు తెలిసింది. వారిని క్రైస్తవులు అంటరానివారిగా చూసేవారు. క్రైస్తవులు యూదులను అంటరానివారిగా చూడడానికి అంటరానివారిని హిందువులు చూడడానికి దగ్గరి పోలిక ఉంది. వారితో అమానుషంగా ప్రవర్తించడం కోసం ఈ రెండు మతాల్లోనూ మతసమ్మతి ఉన్నట్టు చిత్రీకరించారు. కొందరు యూదులు నాకు మిత్రుల్కెనందువల్లే కాకుండా వారి విషయంలో నాకు సానుభూతిఉండడానికి విశ్వజనీనమైన ఉమ్మడి కారణం ఒకటి ఉంది. అయితే నాకు సానుభూతి ఉన్నంత మాత్రాన న్యాయం ఏదో తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకుపోలేదు. తమకు ఒక దేశం ఉండాలన్న యూదుల కోరిక నన్ను అంతగా ఆకట్టుకోలేదు. దీనికోసం బ్కెబిల్ నుంచి సాక్ష్యాధారాలు వెతుకుతారు. పాలస్తీనాకు వచ్చిన తరవాత వారిలో తమకు ఓ దేశం కావాలన్న మంకుతనం బాగా పెరిగింది. ఈ భూగోళం మీద ఉండే ఇతరుల్లాగా వారు తాము జన్మించిన, ఉపాధి చూసుకున్న, జీవనోపాధిని చూసుకున్న చోటనే తమ దేశంగా ఎందుకు భావించరు? ఇదే అర్థంలో పాలస్తీనా అరబ్బులదే. అంటే ఇంగ్లాండు ఇంగ్లీషు వారిద్కెనట్టుగా. ఫ్రాన్స్ ఫ్రెంచివారిది అయినట్టుగా. అరబ్బులమీద యూదులను రుద్దడం తప్పే కాదు అమానుషం కూడా.

ఏ నీతి సూత్రం ఆధారంగా చూసినా పాలస్తీనాలో ప్రస్తుతం జరుగు తున్న దాన్ని సమర్థించలేం. దీనికోసం ఇచ్చే ఆదేశాలకు యుద్ధాన్ని మించిన ధర్మబద్ధత ఏమీలేదు. అరబ్బుల గౌరవాన్ని తగ్గిస్తే పాలస్తీనాను యూదులకు పాక్షికంగానో, సంపూర్ణంగానో అప్పగించేయవచ్చు అనుకోవడం మానవాళి మీద కొనసాగించే నేరమే. దీనిబదులు యూదులు ఎక్కడ పుట్టి పెరిగినా వారిని న్యాయంగా పరిగణించడం మహత్తరమైన మార్గం అవుతుంది. ఫ్రాన్స్లో పుట్టిన యూదులు సైతం ఫ్రాన్స్లో పుట్టిన వారు ఫ్రెంచి వారైనంతగా అక్కడ పుట్టిన యూదులు కూడా ఫ్రెంచివారే. యూదులకు ఒక దేశం లేకపోతే, పాలస్తీనానే తమ దేశం అని పట్టుబడితే తాము ఏ దేశాలలో అయితే స్థిరపడ్డారో అక్కడినుంచి తరిమేస్తే సహిస్తారా? లేదా వారు ఎక్కడబడితే అక్కడ ఉండడానికి రెండు దేశాలు కావాలా? తమకు ఒక దేశం కావాలన్న ఆరాటం జర్మనీ నుంచి యూదులను తరిమి వేయడాన్ని సమర్థించడానికే ఉపయోగపడుతుంది. అయితే జర్మనీలో యూదులను వేధించిన తీరుకు సాటి అయింది చరిత్రలో మరో ఉదంతమేలేదు. హిట్లర్ వెర్రిగా ప్రవర్తించినట్టు ఏ నియంతా ప్రవర్తించ లేదు. హిట్లర్ చాలా కసిగా యూదులను వేధిస్తున్నాడు. అంటే ఆయన ఇతరులను, సమరశీలమైన జాతీయతావాదాన్ని సమర్థించడానికి నూతనోత్సాహంతో ఈపని చేస్తున్నాడు. కొత్త మతోన్మాదాన్ని ప్రవేశపెడ్తున్నారు. ఇలాంటి స్థితిలో ఎంతటి అమానుషమైనా మానవతావాదంగా చెలామణి అయిపోతుంది. దీనికి ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా గౌరవం ఉంటుంది. పూర్తిగా పిచ్చెత్తినట్టు, అత్యంత నిర్భయంగా ప్రవర్తించే యువత ఆ మొత్తం జాతిని నమ్మలేనంతటి క్రౌర్యంతో ఆవరిస్తోంది. మానవత్వంపేరుతో ఇంతకన్నా సమర్థనీయమైన యుద్ధం ఏద్కెనా ఉంటే ఒక జాతినంతటినీ వేధించుకు తినడాన్ని నిరోధించడానికి జర్మనీపై యుద్ధం కన్నా సమర్థనీయమైంది ఏమీలేదు. కానీ నాకు ఏ రకమైన యుద్ధంలోనూ నమ్మకంలేదు. అందువల్ల అలాంటి యుద్ధం మంచి చెడ్డలు చర్చించడం నా ఊహలోనూ, పరిధిలోనూ లేదు.



యూదులను వేపుకు తిన్నందుకు జర్మనీపై యుద్ధం లేకపోయినా జర్మనీతో సంబంధం మాత్రం కుదరదు. న్యాయంకోసం, ప్రజాస్వామ్యం కోసం నిలబడుతున్నామని చెప్తున్న ఒక జాతి ఈ రెండిరటికీ బద్ధ శత్రువు అయితే దానితో మైత్రి ఎలా కుదురుతుంది? లేక ఇంగ్లాండ్ సాయుధ నియతృత్వంవేపు మొగ్గుతోందా? ఎలాంటి కపటమూ, బలహీనతలేకుండా మానవత్వం ముసుగులో సమర్థంగా హింసకు పాల్పడవచ్చో జర్మనీ నిరూపిస్తోంది. తన నగ్న స్వరూపాన్ని ప్రదర్శిస్తూ ఎంత వికృతంగా, దుర్భరంగా ప్రవర్తించవచ్చునో ఆ దేశం రుజువు చేస్తోంది. ఇలాంటి వ్యవస్థీకృత, నిస్సిగ్గుతో కూడిన వేధింపును యూదులు ప్రతిఘటించగలరా? వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టు కునే మార్గం ఏమైనా ఉందా? నిస్సహాయంగా, నిర్లక్ష్యంగా, ఒంటరితనం అనుభవించకుండా ఉండడం సాధ్యమా? నాకు సాధ్యమేననిపిస్తోంది.

భగవంతుడి అస్తిత్వాన్నినమ్మే ఏ వ్యక్తి అయినా ఒంటరిగా, నిస్సహాయంగా మిగిలిపోనక్కర్లేదు. యూదుల యెహోవా క్రైస్తవుల దేవుడికన్నా, ముస్లింల, లేదా హిందువుల దేవుడికనా భిన్నమైన వాడుకాదు. ఆ దేవుడు అందరికీ సమానమే. అద్వితీయుడే. వర్ణించనలవి కాని వాడే. కానీ యూదులు దేవుడికి ఒక వ్యక్తిత్వం అంటగడ్తారు. ఆయనే తమ ప్రతి చర్యనూ సమర్థిస్తా డనుకుంటారు. అందువల్ల వారు నిస్సహాయులుగా ఉండి పోనక్కర్లేదు. నేను జర్మనీలో పుట్టిన, అక్కడే నా జీవనోపాధి చూసుకున్నవాడిని అయి ఉంటే జర్మనీ ఎంత శక్తిమంతమైంది అయినప్పటికీ జర్మనీయే నా దేశం అని గట్టిగా నినదించేవాడిని. సవాలుచేసేవాడిని. లేక నన్ను కాల్చేయమని లేదా చీకటి కూపంలో పడవేయమని కోరేవాడిని. కానీ బహిష్కరణను, వివక్షాపూరిత వ్యవహారాన్ని ఎట్టి పరిస్థితిలోనూ అంగీకరించేవాడిని కాదు. ఆ పని చేయడానికి తోటి యూదులకోసం ఎదురు చూడనక్కర్లేదు. చివరకు అందరూ నా దారికే వస్తారు అన్న విశ్వాసం ప్రదర్శించేవాడిని. పాలస్తీనాలో యూదుల గురించి ఒక్క మాట. వారు తప్పుడు దారిలో ప్రయాణిస్తున్నా రనడానికి నాకు ఏ మాత్రం సందేహంలేదు. బ్కెబిల్ భావన ప్రకారం భౌగోళికంగా పలస్తీనా తమదేశం అని యూదులు అనుకునేట్టయితే బ్రిటిష్ వారి తుపాకీనీడన ఆ పని చేయనక్కర్లేదు. మతపరమైన చర్యను తుపాకులు లేదా బాంబుసహాయంతో చేయకూడదు. అరబ్బుల మన:పూర్వక సమ్మతితోనేవారు ఆ పనిచేయాలి. వారు

అరబ్బులహృదయాలను మార్చాలి. అరబ్బుల హృదయాలపై రాజ్యమేలే దేవుడే యూదుల హృదయాల పైనా రాజ్యమేలుతాడు. తమ మతపరమైన ఆంకాంక్షల ఆధారంగా వారు ప్రపంచం అభిప్రాయాన్ని తమకు అనుకూలంగా మార్చాలనుకుంటారు. అరబ్బులకు నచ్చచెప్పడానికి వందలాది మార్గాలున్నాయి. దీనికోసం బ్రిటిష్ వారు తుపాకీ నీడను విడాలి. ఇప్పటికే బ్రిటిష్ వారితో కలిసి అరబ్బులను విపరీతంగా లూటీ చేశారు. అలాగని అరబ్బుల అకృత్యాలను నేను సమర్థించడంలేదు. వారు తాము నమ్మినదానికోసం ప్రతిఘటించాలనుకుంటే అహింసామార్గాన్ని అనుసరించ వలసింది. తమదేశాన్ని నిష్కారణంగా ఆక్రమించుకున్నారు అనుకున్నట్ట యితే అహింసా మార్గాన్ని ఎంచుకోవలసింది. అయితే తప్పొప్పులు అన్న సర్వజనామోదయోగ్యమైన భావనలకు అనుగుణంగా అనేక దురాగతాలను ఎదుర్కొన్న అరబ్బుల ప్రతిఘటనకు వ్యతిరేకంగా మాట్లాడలేం. తాము దేవుడు నియమించిన వాళ్లం అని చెప్పుకునే యూదులు అహింసామార్గాన్ని అనుసరించి ప్రపంచంలో తమస్థానం ఏమిటో నిరూపించుకోవాలి. దేవుడు తమను నియమించాడు అన్న అంశాన్ని రుజువు చేసుకోవాలి. పాలస్తీనా సహా అన్ని దేశాలూ యూదులకు తమ దేశాలే. అయితే అది దురాక్రమణ ద్వారా కాకుండా, ప్రేమాభిమానాలు, సేవాభావంవల్ల సాధించింది అయి ఉండాలి. ఒక మిత్రుడు నాకు సిసిల్ రోత్ రాసిన మానవ నాగరికతకు యూదులు చేసిన కార్యాలపై ఒక గ్రంథం పంపించారు.

ప్రపంచ సాహిత్యాన్ని, కళలను, సంగీతాన్ని, నాటకాన్ని, విజ్ఞాన శాస్త్రాన్ని, వైద్యాన్ని, వ్యవసాయాన్ని సుసంపన్నం చేయడానికి యూదులు ఏం చేశారో ఆ గ్రంథంలో ఉంది. వారికి సంకల్పబలమే ఉంటే పశ్చిమ దేశాలు తమను వెలివేయడాన్ని అంగీకరించకూడదు. లేదా తమను అసహ్యించుకోవడాన్ని, మద్దతివ్వడాన్ని కూడా అంగీకరించకూడదు. దేవుడు నియమించినవారే అయితే ప్రపంచం గుర్తింపు పొందడానికి ఎవరి ముందూ లొంగి ఉండవలసిన అవసరంలేదు.

అహింసాయుతమార్గం ద్వారా తాము ఇంతకు ముందు చేసిన దానికన్నా మానవాళికి ఎక్కువచేసి చూపించవచ్చు.
(1935లో గాంధీజీ రాసిన వ్యాసం)

# మైనార్టీ దినోత్సవం నిర్వహించే అర్హత జగన్ రెడ్డికి లేదు

## చంద్రబాబు పాలనతోనే మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం

## టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

మంగళగిరి: మైనార్టీ ద్రోహి జగన్ రెడ్డికి మైనార్టీ దినోత్సవం నిర్వహించే అర్హత లేదని టీడీపీ నేతలు అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సంధర్భంగా మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నేతలు పూలమాళలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సంధర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ....మైనార్టీ ఓట్లతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి వారిని అన్ని విధాల దగా చేస్తున్నారు. జగన్ రెడ్డి నేడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సభలో పచ్చి అబద్దాలు చెప్పారు. సీఎం జగన్ రెడ్డి అబద్దం అనే పదానికి పర్యాయపదంగా మారారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నవరత్నాలతో అందరికీ ఇస్తున్న పథకాలను సైతం మైనారిటీ బడ్జెట్‌లో లెక్కించి తిమ్మిని బమ్మిని చేసి గత ప్రభుత్వ పథకాలను తుంగలో తొక్కి వంచిస్తున్నారు. 2019 జూన్ నుండి ఇప్పటి వరకు దాదాపు రూ.2వేల కోట్ల మైనారిటీ నిధులను దారి మళ్లించారు. స్వయం ఉపాధి యూనిట్లకు స్వస్తి పలికి.. ముస్లిం, క్రైస్తవ మైనారిటీ యువత స్వావలంబనకు ముగింపు పలికారు.ఉన్నత విద్య, విదేశీ విద్య మైనారిటీ విద్యార్థులకు అందని ద్రాక్ష చేశారు.దుకాన్, మకాన్ పథకాల కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఏటా వెయ్యి మంది ముస్లిం యువతకు నివాసం, దుకాణం రెండూ నిర్మించుకునేందుకు ఆర్థికసాయం అందించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటిని అర్థాంతరంగా నిలిపేశారు.

మైనార్టీల కోసం చంద్రబాబు నాయుడు ఉర్దూ యూనివర్సిటీ కోసం 120 ఎకరాలు కేటాయించి దాదాపు 20 పనులు పూర్తైతే జగన్ రెడ్డి దాన్ని పూర్తిగా పక్కన పెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాపంల్లిలో, నవ్యాంధ్రలో రూ.25 కోట్ల వ్యయంతో కడపలో హజ్ హౌస్ నిర్మాణాన్ని చేపట్టాం. రూ.80 కోట్లతో విజయవాడలో హజ్ హౌస్ ఏర్పాటుకు చంద్రన్న ప్రభుత్వం పూనుకోగా జగన్ రెడ్డి ప్రభుత్వం పక్కన పెట్టిందని అన్నారు. వైసీపీ పాలనలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోయింది, మైనార్టీలపై వేధింపులు, దాడులు నిత్యకృత్యమయ్యాయి. మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై సీఎం జగన్ ని వైసీపీ నేతలు ఎందుకు ప్రశ్నించటం లేదు? మీ పదవుల కోసం బానిసలుగా మారి జాతి ప్రయోజనాలు తాకట్టు పెట్టొద్దని టీడీపీ నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, నాలెడ్జ్ సెంటర్ కో ఆర్డినేటర్ గురజాల మాల్యాద్రి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముష్తాఖ్ అహ్మద్, అధికార ప్రతినిధి సయ్యద్ రఫి, సంయుక్త కార్యదర్శి ఫతావుల్లా, ఉపాధ్యక్షులు అమానుల్లా, నరసరావుపేట నాయకులు అమీర్ అలీ, గుంటూరు పార్లమెంట్ జనరల్ సెక్రటరి రుస్తుమ్, మైనార్టీ నాయకులు ఎండి ఫిరోజ్, కరీముల్లా, రఫి, బాజీ మాష్టర్, సైదావలి, షేక్ ఖలీల్, సలాం, మహమ్మద్ నూర్, మోసిద్ మహ్మద్, దేవినేని శంకర్ నాయుడు, పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితర నాయకులు

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

• విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

• యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

• ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

• యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

• కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

• అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

• చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

• డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

• శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

• రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

• వీడియో షూటింగ్
హరీష్
9666643567

• యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

• గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

• మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

• ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

• జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

• ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

• ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

• ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

• చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

• ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

• ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

• యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

• శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

• పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

• ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

• సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

• ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

• డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

• నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

• అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహింపట్నం
9502727306

• ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

• రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

• కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

• జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

• శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

• జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

• Centuriaon University
Rollavaka , AP
9840015963

• NOVOTEL
VIJAYAWADA
0866-6688999

• Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

• అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

• SPRITS Colleges
Kadapa
9848664650

• Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

• Bismilla Biryani Point
Tadepalli
6300096288

• VIVA School
Nambur
0866 668 8999

• K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

• Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

• Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

• Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

• Hotel Ilapuram
Vijayawada
0866-2575251

• IVY Overseas
Vijayawada
73375 55680

• AICA Events
9133133688

• Lemontree Premier
Vijayawada
0866-6919999

• Manipal Hospitals
Vijayawada
0866-2469700

• Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

• REDEFINE HR
CHENNAI
9440 63553

• Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

• Rushad Opticals
Mangalagiri
99667 87654

• Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan